జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







సోమవారం, డిసెంబర్ 15, 2025 పేజీలు: 6

## ప్రశాంతంగా కొనసాగిన
# పోలింగ్ ప్రక్రియ

**తుడుకుర్తి గ్రామంలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ సరళి పరిశీలించిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 14**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లాలో రెండోవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఓటింగ్ సరళిని గమనించారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లతో మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, ఎలాంటిఇబ్బందులుఎదురవుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పోలింగ్ శాతం వివరాలను పోలింగ్ కేంద్రంలో ఉన్న ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రం పరిధిలో 5,364 ఓటర్లు ఉన్నారని ఇప్పటివరకు 3930 మంది ఓటర్లు ఓటు హక్కునువినియోగించుకున్నట్లు -మిగతా 2లో..





## ప్రశాంతంగా రెండో విడత గ్రామ పంచాయతీ
# ఎన్నికల పోలింగ్

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు**

2 లో



## పోలింగ్ కేంద్రాలపై కలెక్టర్
# క్షేత్రస్థాయి పరిశీలన

- పోలింగ్ సజావుగా సాగేందుకు అధికారులకు సూచనలు

4 లో



## గ్రామపంచాయతీ ఎన్నికల్లో
# పటిష్ట భద్రత

- టంకరలో డీఐజి ఎల్.ఎస్. చౌహాన్ క్షేత్రస్థాయి తనిఖీ
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన, ప్రశాంత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కఠిన ఆదేశాలు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 14**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం టంకర గ్రామంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జోగులాంబ జోన్%-%7 డీఐజి ఎల్.ఎస్. చౌహాన్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకితో కలిసి ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై -మిగతా 2లో..



# ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్ ప్రక్రియ

ఎన్నికల అధికారి కలెక్టర్ కు వివరించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా సాగుతున్నందుకు అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు.పోలింగ్ ముగిసిన అనంతరం నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియ, ముఖ్యంగా ఉపసర్పంచ్ ఎన్నికల ఫలితాల లెక్కింపు అత్యంత పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. అభ్యర్థుల సమక్షంలోనే బ్యాలెట్ పత్రాల లెక్కింపు జరగాలని, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ప్రతి బ్యాలెట్ పత్రాన్ని సరిగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి బ్యాలెట్ పత్రంపై వేసిన ఓటు ఏ అభ్యర్థి గుర్తుకు చెందిందో ఖచ్చితంగా నిర్ధారించిన తర్వాత, ఆయా అభ్యర్థుల గుర్తుల వారీగా ఏర్పాటు చేసిన బాక్సుల్లో ఆ ఓట్లను మాత్రమే వేయాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా, క్రమబద్ధంగా సాగాలని, దీనిని వీడియో చిత్రీకరణతో రికార్డు చేయాలని కూడా సూచించారు. ఈ విధంగా అన్ని నిబంధనలు పాటిస్తూ, న్యాయంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకం మరింతబలపడుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.



# గ్రామపంచాయతీ ఎన్నికల్లో పటిష్ట భద్రత

సమగ్ర సమీక్ష నిర్వహించి, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో చేపట్టిన చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర గస్తీ, పర్యవేక్షణతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డీఐజి ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలతో సమన్వయం పెంచుతూ ఓటర్లకు పూర్తి భద్రతా భరోసా కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ నిర్వహించాలని డీఐజి జిల్లా ఎస్పీకి సూచించారు. ప్రజలు భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, హన్వాడ ఎస్సై వెంకటేష్‌తో పాటు ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రశాంతంగా రెండో విడత గ్రామ పంచాయతీ

# ఎన్నికల పోలింగ్

**జోగులాంబ గద్వాల జిల్లా:**
గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియ జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు- జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. మల్దకల్, రాజోలి, వడ్డేపల్లి, ఐజ మండలాల్లో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మల్దకల్ మండల కేంద్రంతోపాటు- పెద్దపల్లి, అమరవాయి గ్రామ పంచాయతీలలో, ఐజ మండలం బింగి దొడ్డి, వడ్డేపల్లి మండలం బుడముర్షు గ్రామాల్లో, రాజోలి మండల కేంద్రంలో ఏర్పాటు-చేసిన పోలింగ్ కేంద్రాలను ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది, ఓటర్లు సెల్ ఫోన్స్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకురాకూడదని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్యను సరిచూసుకొని ఓటు- వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఓటర్లకు బ్యాలెట్ పేపర్ లు ఇచ్చిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లో వేసేంత వరకు ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని మొత్తం ఓటర్ల సంఖ్య తెలుసుకునీ పలువురు ఓటర్లతో మాట్లాడారు. గ్రామ పంచాయితీలలోని వార్డుల వారీగా ఏర్పాటు-చేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వెలుపల అతికించిన పోటీ-చేస్తున్న అభ్యర్థులు, వారి గుర్తుల వివరాలను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అమరవాయి గ్రామ పంచాయతీలో ఓటేసేందుకు వచ్చిన 92 ఏళ్ల వృద్ధుడు ధర్మారెడ్డిని పలకరించి ప్రశంసించారు. నిర్దేశిత సమయం ప్రకారం జరిగిన ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు టీ- పోల్ యాప్ లో నమోదు చేయాలని స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపల పోలింగ్ కేంద్రాల్లోని క్యూలో నిలుచున్న వారందరికీ ఓటు- వేసేందుకు అవకాశం కల్పించినట్లు- కలెక్టర్ పేర్కొన్నారు.ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలను నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు-చేసామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేసినట్లు- ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పి శంకర్, డిఎస్పి మొగిలయ్య, ఆయా మండలాల ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ మండల పరిధిలోని ఐలాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ప్రచార హోరు

**కృష్ణ డిసెంబర్ 14/(ప్రజాజ్యోతి)**

కృష్ణ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాయి. గ్రామ ప్రధాన వీధుల్లో జెండాలు, బ్యానర్లు ఏర్పాటు చేసి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.

ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, రైతులు, మహిళలు, యువత కోసం అమలు చేసిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో కూడా గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.గ్రామస్తులు కూడా ప్రచార కార్యక్రమాలను ఆసక్తిగా గమనిస్తూ తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఐలాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం మరింత ఉత్సాహంగా కొనసాగనుందని స్థానిక నేతలు తెలిపారు.



## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారంతో మహేశ్వరమ్మ ఘనవిజయం




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 14:**
అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా మహేశ్వరమను బరిలోకి దింపగాన విజయం సాధించిన మహేశ్వరమ్మ జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రామపంచాయతీ 2వ విడుత ఎన్నికలో అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా సుధాకర్ గౌడ్ భార్య మహేశ్వరమ్మ 1707 ఓట్లతో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపు పొందడంజరిగింది.సుధాకర్ గౌడ్ భార్య మహేశ్వరమ్మ మాట్లాడుతూ.. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారంతో మాకు ఈ అవకాశాన్ని ఇచ్చి భారీ మెజార్టీ తో గెలిపించినందుకు సంపత్ కుమార్ కి కృతజ్ఞతలు మరియూ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామానికి సేవ చేసే భాగ్యం ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## గ్రామ అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం- కేతపాగ,జయమ్మ లక్ష్మయ్య



**చిన్నంబావి డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కేతపాగ,జయమ్మ ప్రచారంలో తనదైన శైలితో దూసుకుపోతున్నారు ఆదివారం గడపగడపకు తిరిగి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు పదవి కోసం కాదు గ్రామ ప్రజల శ్రేయస్ కోసం పనిచేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని అంతేకాకుండా స్థానిక మంత్రి జూపల్లి సహకారంతో గ్రామానికి నిధులు తీసుకొచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నిస్వార్థంగా సేవ చేస్తారని తెలిపారు పెద్ద మారూర్ గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

## పెద్ద ధన్వడ గ్రామ సర్పంచ్ ఘనవిజయం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 14:**
గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల్లో భాగంగా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామం సర్పంచ్ గా కుర్వ నారాయణమ్మ నరసింహులు
600 మెజారిటీ తో గణ విజయం.నారాయణమ్మ నరసింహులు మాట్లాడుతూ..నన్ను గ్రామ సర్పంచిగా ఎన్నుకొని భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా మా యొక్క కృతజ్ఞతలు ధన్యవాదాలు మీరు చూపిన ప్రేమకు గ్రామానికి సేవ చేసే భాగ్యం కల్పించినందుకు గ్రామ అభివృద్ధికి తోడ్పడతామని తెలపడం జరిగింది.



# బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## మాజీ జెడ్పీటిసి రాజశేఖర్ రెడ్డి

**అడ్డాకుల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి )**

బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అడ్డాకుల సర్పంచ్ అభ్యర్థి తిరుపతిరెడ్డితో 12 వార్డులలో నిలబడిన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అడ్డాకుల మాజీ జెడ్పీటిసి రాజశేఖర్ రెడ్డి కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అడ్డాకుల మండల కేంద్రంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వంలో సాగునీరు, మంచినీటి కొరత తీర్చి శాశ్వత పరిష్కారం అందించామని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ప్రజల మనిషిగా, గ్రామానికి భవిష్యత్తు ప్రణాళికలు వేయగలిగి అభివృద్ధిపై స్పష్టమైన ఆలోచన కలిగిన వ్యక్తిగా, అందరిని కలుపుకొని పోయామని గుర్తు చేశారు. మహిళలు, బలహీన వర్గాల భాగస్వామ్యం ఉండేలా పాటుపడుతూ, గ్రామస్తులతో కలిసికట్టుగా పనిచేసేలా ప్రోత్సహిస్తూ, సంక్షేమం, అభివృద్ధి, స్థానిక సమస్యలపై అవగాహన వ్యక్తిగా పేరుపొందిన సర్పంచ్ అభ్యర్థి బొక్కల పల్లి తిరుపతి రెడ్డిని సర్పంచ్ గా ఆశీర్వదించి

బ్యాలెట్ నమూనా పేపర్ లో క్రమసంఖ్య 5 వ నెంబర్ (లేడీస్ పర్సు) హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని కోరారు. ఒకటవ వార్డు మెంబర్ అభ్యర్థి శాంతమ్మ, గౌను గుర్తు, రెండవ వార్డ్ మెంబర్ అభ్యర్థి సోనీ గౌను గుర్తు, మూడవ వార్డు మెంబర్ అభ్యర్థి కొత్త ఉప్పరి చంద్రశేఖర్ గౌను గుర్తు, నాలుగో వార్డ్ మెంబర్ అభ్యర్థి ఆవుల సుజాత గ్యాస్ పొయ్యి గుర్తు, ఐదవ వార్డ్ మెంబర్ అభ్యర్థి జహంగీర్ గౌను గుర్తు, ఆరవ వార్డు మెంబర్ అభ్యర్థి టంకరి శ్రీనివాసులు గ్యాస్ పొయ్యి గుర్తు, ఏడవ వార్డు మెంబర్ అభ్యర్థి డేవిడ్ స్టూలు గుర్తు, ఎనిమిదవ వార్డ్ మెంబర్ అభ్యర్థి శేఖర్ సిలిండర్ గుర్తు, తొమ్మిదవ వార్డ్



మెంబర్ అభ్యర్థి భాగ్యలక్ష్మి గౌను గుర్తు, పదవ వార్డ్ మెంబర్ అభ్యర్థి కావలి నాగమ్మ గౌను గుర్తు, 11వ వార్డు మెంబర్ అభ్యర్థి వాకిటి నరేందర్ స్టూలు గుర్తు, 12వ వార్డు మెంబర్ అభ్యర్థి వాకిటి యాదమ్మ గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రంగన్న గౌడ్, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, ఆశన్న, దానియేలు, లక్ష్మయ్య, వార్డు మెంబర్ అభ్యర్థి, అడ్డాకుల మండల బారాస మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, గ్రామ అధ్యక్షులు బొడ్డు రమేష్, యువ నాయకులు ఏలుసరి బాలరాజు, మహేష్ యాదవ్ బాబు, వెంకటేష్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కనకాలు దక్కించుకున్న మోడల వెంకటేష్



**అడ్డాకుల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి )**

అయ్యప్ప స్వామికి కనకాభిషేకం చేసిన కనకాలను ఆదివారం వేలం వేయగా మండల కేంద్రానికి చెందిన మోడల వెంకటేష్ స్వామి 51వెయ్యి రూపాయలకు దక్కించుకున్నారు. అడ్డాకుల మండల కేంద్రంలోని శిరిడి శివాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా అడ్డాకుల అయ్యప్ప దీక్ష సేవ సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజలో అయ్యప్ప స్వామికి భక్తుల నుండి సేకరించిన డబ్బులతో కనకాభిషేకం చేశారు. అట్టి డబ్బులు ఆదివారం సన్నిధానంలో వేలం చేయగా వెంకటేశ్ స్వామి దక్కించుకోవడంతో ఆయురారోగ్యాలతో జీవించాలని అయ్యప్ప స్వాములు ఆశీర్వదించారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పీఎం శ్రీ గిరిజన గురుకులం విద్యార్థి ప్రతిభ





**డిసెంబర్-14ధన్వాడ (ప్రజా జ్యోతి)**

ధన్వాడ మండలం పరిధిలో ని కొండాపూర్ గిరిజన గురుకులం స్పోర్ట్స్ అకాడమీకి చెందిన గణేష్ అనే విద్యార్థి 69వ రాష్ట్రస్థాయి (ఎస్‌జీఎఫ్) పాఠశాల క్రీడా సమాఖ్య హ్యాండ్‌బాల్ పోటీలలో ప్రతిభ చాటి సంస్థకు గర్వకారణంగా నిలిచాడు డిసెంబర్ 12 నుంచి 14 వరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ హైస్కూల్లో 19 సంవత్సరాల లోపు బాలబాలికల విభాగంలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన పీఎం శ్రీ కొండాపూర్ గిరిజన గురుకులం స్పోర్ట్స్ అకాడమీ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఆర్ గణేష్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మొదటి స్థానం సాధించడంతో పాటు బంగారు పతకం గెలుచుకున్నాడు

ఈ సందర్భంగా గిరిజన గురుకులం కొండాపూర్ ప్రిన్సిపల్ రాజారామ్ గణేష్‌ను అభినందిస్తూ అతని కృషి క్రమశిక్షణ క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారుఈ విజయంపై వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ కోచ్ డా రామ్మోహన్ గౌడ్ పీఈటీ ఆంజనేయులు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు ఈ విజయం గిరిజన గురుకులానికి గర్వకారణంగా నిలవడంతో పాటు ఇతర విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచేందుకు ప్రేరణగా నిలుస్తుందాన్నారు

# ఆశీర్వాదించండి..అభివృద్ధి చేస్తాం .

**కృష్ణ డిసెంబర్14 (ప్రజాజ్యోతి)**

కృష్ణ మండలం కేంద్రమేలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీంసీ ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. గ్రామంలో పట్టి పిడిసిస్తున్నా పడకేసిన సమస్యలు, గుంతలు పడ్డ సిసి రోడ్డులు, కంపు కొడుతున్నా డ్రైనేజిలును, నూతన డ్రైనేజిలు, నిర్మాణం, పరిశుభ్రతలు కాపాడుతా, అని అన్నారు.

తారాలుగా తాగు నీటి సమస్యలు పరిష్కారం, విద్యార్థులు, ఉన్నత విద్యాబ్యాసం యూవతకు , కోసం, కృష్ణ నది కర్మకాండలకు వచ్చే యాత్రికులకోసం గ్రామంలో గ్రంథాలయం కృషి చేస్తాం.

పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన టాపర్ పొందే విద్యార్థులు కోసం ప్రతి సం, మొదటి బహుమతి పది వేలు, రెండవ బహుమతి 7వేలు, మూడో బహుమతి అరువేలు ప్రోహ్నం అందిస్తామని అని అన్నారు.గ్రామంలో క్రీడాకారులకు క్రికెట్ కీట్ లు, మహిళలకు అభివృద్దిన్నతికి కుట్టు మిషన్ లు పంపిణి చేస్తాం అని అన్నారు.గ్రామ ప్రజలుకు మౌలిక వసతులు కల్పించి సమస్యలు పరిష్కారం కృషి చేస్తామని అయన అన్నారు. ఈ కార్యక్రమం స్థానిక పెద్దలు జయప్రకాశ్ , డా.శ్రీనివాస్, దా మోడిన్, యూవకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల డిసెంబర్ 14 ప్రజా జ్యోతి )**

అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆదివారం అడ్డాకుల మండలంలోని పొన్నకల్, మూసాపేట్ మండలంలోని జానంపేట, పోల్కంపల్లి, చక్రాపూర్ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలోని సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత గ్రామంలో ఓటు ను వినియోగించుకున్న సంపత్ కుమార్ కుటుంబ సభ్యులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)డిసెంబర్ 14:**

జోగులంబ గద్వాల జిల్లాలో14వ తేదీన గ్రామపంచాయతీ ఎన్నికలు రెండో విడత భాగంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎ. సంపత్ కుమార్ సొంత గ్రామమైనటువంటి ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో సంపత్ కుమార్ కుటుంబ సభ్యులు ఓటును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మహేశ్వరమ్మ భర్త సుధాకర్ గౌడ్ వారు కూడా తమ ఓటును వినియోగించుకున్నారు.



# కోయిల్‌కొండ-హన్వాడ మండలాల్లో పోలింగ్ కేంద్రాలపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన





**- పోలింగ్ సజావుగా సాగేందుకు అధికారులకు సూచనలు**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్ నగర్ జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి కోయిల్‌కొండ మరియు హన్వాడ మండలాల్లోని పలువురు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. కోయిల్‌కొండ మండలంలోని రాంపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పారుపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అలాగే కోయిల్‌కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే హన్వాడ మండలంలో లింగన్నపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వేపూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హన్వాడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మహిళా సంఘం భవనం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు కలెక్టర్ విజయేందిర బోయి సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

## రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగింపు

**- మధ్యాహ్నం 1 గంటకు 79.20 శాతం పోలింగ్ నమోదు - పలుచోట్ల పోలింగ్ కేంద్రాల తనిఖీ**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

మహబూబ్ నగర్ జిల్లాలో చిన్న చింతకుంట, కౌకుంట్ల, దేవరకద్ర, హన్వాడ, మిడ్జిల్, కోయిల్‌కొండ మండలాల్లో నిర్వహించిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు ప్రశాంతంగా ముగిసింది. ఈ దశలో మొత్తం 79.20 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమై సజావుగా కొనసాగింది. కోయిల్‌కొండ మండలంలోని రాంపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పారుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోయిల్‌కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

అలాగే హన్వాడ మండలంలోని లింగన్నపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వేపూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హన్వాడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మహిళా సంఘం భవనం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మున్ననూర్ గ్రామంలోని



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, రాణిపేట గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రం భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కూడా కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు పోలింగ్ సజావుగా సాగేలా అవసరమైన సూచనలు చేశారు. అదేవిధంగా కోయిల్‌కొండ మండలంలోని రాంపూర్, పారుపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలు, హన్వాడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి ఐఏఎస్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగుతున్నాయన్న సంతృప్తిని వ్యక్తం చేశారు.

## కత్తెర గుర్తుతో విజయం ఖాయం

**కృష్ణ డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి).**

కృష్ణమండలం మురహరి దొడ్డి గ్రామం లో సర్పంచ్ ఎన్నికల పోటీ రోజురోజుకు పెరుగుతుంది. గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మారి నరసమ్మ ప్రచారంలో చురుకుదనం చూపుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్నారు. ఐదు సంవత్సరాలు వీధిలైట్లు సమస్యలు రాకుండగా చూస్తాను. గ్రామంలో ఆడపిల్ల పుడితే ఫిక్స్ డిపాజిట్/రూ"5016/- అందచేస్తాను గ్రామంలో సహజ మరణం జరిగితే రూ"5000/-రూపాయలు ఆర్థిక సహాయం. గ్రామంలో మంచినీటి సమస్య రాకుండా చూస్తా. ఒకవేళ నా దృష్టికి వస్తే 48 గంటల్లో పరిష్కారం చేస్తాను. ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తామని, నినాదంతో ప్రజల్లో మంచి స్పందనను సొంతం చేసుకుంటున్నారు. అభివృద్ధిలో ఉంటున్న గ్రామ సమస్యలను పరిష్కరించడం తీసుకోవడమే తమ లక్ష్యం అని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా సిసి రోడ్డు, తాగు నీటి సమస్య, నిరంతర విద్యుత్ సరఫరా యువతకు అంశాలను ప్రధానంగా తీసుకుంటామని తెలిపారు ప్రజల్లో మంచి ఆదరణ గ్రామస్తులు చాలామంది అయినా ప్రచారానికి పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఈసారి అభివృద్ధి చేయగలిగేది కుమారి నర్సమ్మ మాత్రమే అని కొందరు బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నారు ప్రచార సమయంలో మహిళలు యువత వృద్ధులు పెద్ద సంఖ్యలో కలిసి నినాదాలు చేస్తున్నారు. తమ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## బ్యాట్ గుర్తుతో ఇంటింటి ప్రచారం చేసిన పద్మ



**కృష్ణ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 14**

కృష్ణ మండల పరిధిలోని మురహారి దొడ్డి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బ్యాట్ గుర్తుతో ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. సర్పంచ్ అభ్యర్థిగా బైట్టింటి పద్మ బ్యాట్ గుర్తుపై పోటీ చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామ ప్రజల సమస్యలను నెరవేర్చేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆమె అన్నారు. గ్రామస్తులు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించి బ్యాట్ గుర్తుకు మద్దతు ఇవ్వాలని బైట్టింటి పద్మ కోరారు. ప్రచార కార్యక్రమాల్లో ఆమెతో పాటు మద్దతుదారులు పాల్గొని బ్యాట్ గుర్తుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

## మంత్రోనిపల్లి గ్రామం లో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి ఎన్ రవికుమార్ ఘన విజయం

**డిసెంబర్-14 ధన్వాడ (ప్రజా జ్యోతి**

నారాయణ పేట్ జిల్లా ధన్వాడ మండల్ మంత్రోనిపల్లి గ్రామం లో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి ఎన్ రవి కుమార్ 59 ఓట్ల మెజారిటీ తో గెలుపొందాడు మొత్తం 463 ఓట్లు పోల్ అవగా 269 బీజేపీ కీ బి ఆర్ ఎస్ కీ 162 కాంగ్రెస్ కీ 60 ఇంటిడిపెండెంట్ 15 చెల్లనివి 6 నోటా 3 వచ్చాయి ఉప సర్పంచ్ ఎస్ ఆంజనేయులు గా ఎన్నికయార్ బీజేపీ నుంచి 6 వార్డ్ నెంబర్ గెలుపొందరు



## రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ అభ్యర్థి హనుమంత రెడ్డి

**నర్వ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని రామాలయం దేవాలయంలో గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న తీలేటి హనుమంత రెడ్డి జన్మదిన సందర్భంగా, ఆయన, రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు, ఈ సందర్భంగా ఆయన ప్యానెల్ వార్డు మెంబర్లు అందరు కూడా, రామాలయంలో పూజలు జరిపి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం గ్రామంలోని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు, ఈ పూజా కార్యక్రమంలో, మద్దతు ధరలు టిఆర్ఎస్ నాయకుడు దండు అయ్యప్ప డాక్టర్ శంకరు, కాంగ్రెస్ నాయకులు పరుశురాం రెడ్డి, డి కృష్ణారెడ్డి, నరసింహ, మాజీ ఎంపిటిసి అయ్యన్న, వెంకట్రామారెడ్డి, రామ్ రెడ్డి, దండు అజయ్,దండు నరేష్, కటిక శ్రీనివాసరావు, గొల్ల రామచంద్రి, గొల్ల ఐలన్న యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,



# మండల కేంద్రంలో ఓట్లు వినియోగించుకున్న ఓటర్లు.





**కొల్లాపూర్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి.**


కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఆదివారం ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓట్ల పోలింగ్ ఒంటిగంటతో ముగిశాయి పెండ్లవెల్లి గ్రామంలో ఓట్లు మొత్తము 7229. ఓటర్లు ఉండగా పోలింగ్ అయిన ఓట్లు మొత్తం 5914 ఓటర్లు వినియోగించుకున్నారు. పెంట్లవెల్లి గ్రామపంచాయతీలో మొత్తం వార్డులు 14 ఉన్నాయి. ఒకటో వార్డుకు మొత్తం ఓట్లు 518. పోలింగ్ జరిగిన ఓట్లు 408. స్త్రీలు 197 ఓట్లు. పురుషులు 211 ఓట్లు. రెండో వార్డ్ మొత్తం ఓట్లు 517. పోలింగ్ అయిన ఓట్లు 408. స్త్రీలు 197 ఓట్లు పురుషులు 211. మూడో వార్డు మొత్తం ఓట్లు 518. పోలింగ్ జరిగిన ఓట్లు 411. స్త్రీలు 1095 ఓట్లు పురుషులు 216. నాలుగో వార్డ్ మొత్తం ఓట్లు 519 పోలింగ్ జరిగిన ఓట్లు 445. స్త్రీల ఓట్లు 230. పురుషుల ఓట్లు 215. ఐదో వార్డు మొత్తం ఓట్లు 516 పోలింగ్ జరిగిన ఓట్లు 423. స్త్రీలు 299 పురుషులు 194. ఆరవ వార్డు కు మొత్తం ఓట్లు 519 పోలింగ్ జరిగిన ఓట్లు 425. స్త్రీలు 222. పురుషులు 203 ఓట్లు. ఏడవ వార్డుకు మొత్తం ఓట్లు 515 పోలింగ్ జరిగిన ఓట్లు 429. స్త్రీల ఓట్లు 217. పురుషుల ఓట్లు 212. ఎనిమిదో వార్డుకు మొత్తం ఓట్లు 516. పోలింగ్ జరిగిన ఓట్లు 421. స్త్రీలు 207. పురుషులు 214. తొమ్మిదవ వార్డుకు 517 ఓట్లు ఉండగా పోలింగ్ జరిగిన ఓట్లు 434. స్త్రీలు 256 పురుషులు 218. పదవ వార్డుకు మొత్తం ఓట్లు 516. పోలింగ్ జరిగిన ఓట్లు 397. స్త్రీల ఓట్లు 195. పురుషుల ఓట్లు 202. 11వ వార్డు కు మొత్తం ఓట్లు 520. పోలింగ్ జరిగిన ఓట్లు 416. పురుషుల ఓట్లు 202. స్త్రీల ఓట్లు 214. 12వ వార్డుకు మొత్తం ఓట్లు 510 ఓట్లు. పోలింగ్ జరిగిన ఓట్లు 431. స్త్రీలు 221. పురుషులు 210. 13వ వార్డుకు మొత్తం ఓట్లు 516 పోలింగ్ జరిగిన ఓట్లు 427. పురుషులు 207. స్త్రీలు 220. 14వ వార్డుకు మొత్తం ఓట్లు 512. పోలింగ్ జరిగిన ఓట్లు 439. స్త్రీల ఓట్లు 214. పురుషుల ఓట్లు 225. పెండ్లవెల్లి మండలం గ్రామ పంచాయతీలో మొత్తం ఓట్లు పోలింగ్ జరిగినవి 5914. ఓట్లను ఓటు వినియోదరులు వినియోగించుకున్నారు. ఇంకా ఓటర్లు వినియోగించు కొని ఓట్లు 1.315 ఇంతమంది ఓట్లు వినియోగించుకోలేదు. మాద స్వామి నగర్ గ్రామపంచాయతీ వార్డులు ఎనిమిది. టిఆర్ఎస్ పార్టీ వార్డు అభ్యర్థులు విజయం ఏడు. కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు ఒకటి విజయం. మంచాలకట్ట గ్రామపంచాయతీ వార్డులు మొత్తం 8. ఒకటి ఏకగ్రీవం ఎన్నుకున్న వార్డు. కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు మూడు విజయం. టిఆర్ఎస్ పార్టీ వార్డు అభ్యర్థులు నాలుగు విజయం.యంగంపల్లి తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అయిన కాంగ్రెస్ పార్టీ గోపి నాయక్ 126 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మంచాలకట్ట గ్రామ సర్పంచ్ అభ్యర్థి అయిన వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ నుండి 30 ఓట్లు మెజార్టీతో ఘనవిజయం. కొండూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అయిన కాంగ్రెస్ పార్టీ ధర్మ తేజ 290 ఓట్లతో ఘనవిజయం. జటప్రోలు గ్రామపంచాయతీ అభ్యర్థి కాంగ్రెస్ ఘనవిజయం. గోపులాపూర్ గ్రామపంచాయతీ అభ్యర్థి బిఆర్ఎస్ ఘనవిజయం.

# సేవ దృక్పథంతోనే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ

**- బీసీ పొలాలకు వెళ్లడానికి రోడ్డుకు కృషి**
**- పెద్దమ్మ గుడి నిర్మాణానికి హామీ**
**-గత 18 సంవత్సరాల నుండి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణానికి లక్ష రూపాయల విరాళం**
**-తండాలో సీసీ రోడ్లు.. త్రాగునీళ్లు కల్పించడమే ఏకక లక్ష్యం**
**- సామాజిక సేవలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో ఫ్లోరింగ్ చేయడం జరిగింది**
**- సర్పంచ్ ప్రత్యర్థి అభ్యర్థి రాజకీయ అవగాహన లోపంతోనే అవస్థ ఆరోపణలు**
**- అయ్యవారిపల్లి సర్పంచ్ అభ్యర్థి జిల్లాల జగత్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

సేవా దృక్పథంతోనే గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించడానికి.. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందని సర్పంచ్ అభ్యర్థి జిల్లాల జగత్ రెడ్డి స్పష్టం చేశారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం అయ్యవారిపల్లి గ్రామంతో పాటు తండాలో గ్రామ ప్రజలు యువకులతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు యువకులు సబ్బండ కులాల ప్రజలు సర్పంచ్ అభ్యర్థి జిల్లాల జగత్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి జిల్లాల జగత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో బీసీ పొలాలకు వెళ్లడానికి రోడ్డు మార్గం లేదని తద్వారా తమను గ్రామ ప్రజలు సర్పంచ్గా ఆశీర్వదిస్తే బీసీ పొలాలకు వెళ్లడానికి రహదారి ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఏటా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవానికి 18 సంవత్సరాల నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు ఇస్తున్నట్టు ఆయన వ్యాఖ్యానించారు. సర్పంచ్ పత్యార్థి అభ్యర్థి శ్రీధర్ రెడ్డి రాజకీయ అవగాహన లోపంతోనే, తమపై అవాస్తవ ఆరోపణలు తమ మీద చేస్తున్నారని ఆయనకు ఎలాంటి రాజకీయ అనుభవం లేదని ఆయన బార్ షాప్ కి పరిమితం అని సర్పంచ్ అభ్యర్థి జిల్లాల జగత్ రెడ్డి ఆరోపించారు. గ్రామంలో సిసి రోడ్లతో పాటు మౌలిక వసతులకు కల్పన కృషి చేస్తామన్నారు. అయ్యవారి టూ పెనిమిళ్ల వరకు ప్రజల సౌకర్యార్థం కనెక్టివిటీ రోడ్ వేస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో వీరాంజనేయ స్వామి ఆలయ నిర్వహణానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పరంగా అందించే సంక్షేమ ఫలాలలో భాగంగా గ్రామంలోని వితంతులకు అందరికీ పెన్షన్ అందే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికైన తర్వాత మన్నేవారిని పల్లి గ్రామంలో ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా పాలన కొనసాగిస్తామన్నారు. గ్రామ సమీపంలోని కనుమరుగైతున్న ఆలయాలకు పునరుద్ధరణలో భాగంగా వెలికి తీసే క్రమంలో ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీమర్ల శ్రీకాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లాల ఆనంద్ రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు బూరం పర్వతాలు, బీసీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ యాదయ్య, కార్యకర్తలు ఉడుత కొండల్, నిరంజన్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు



## నర్వ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా వెంకటేశ్వర రెడ్డి



**నర్వ డిసెంబర్ 14 ప్రజాజ్యోతి**

నారాయణపేట జిల్లా జిల్లా నర్వ మండలం కేంద్రం నర్వ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటేశ్వర రెడ్డి ని గెలిపించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంతారెడ్డి, ఇంటింటి ప్రచారంలో కోరారు, ఆదివారం నరువ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం కొనసాగించారు, ఆయా వార్డులలో వాడు మెంబర్లతో కలిగి సర్పంచ్ అభ్యర్థిని వెంబడి వేసుకొని ఓటర్లను, తమ అభ్యర్థి గుర్తుకు ఓటేసి గెలిపించాలని, ఆయన కోరారు, వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు, భాజపా అభ్యర్థి నర్వ మండల కేంద్రంలో గెలిపించుకుంటే భారతీయ జనతా పార్టీ, పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ ప్రత్యేక నిధులతో, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన కోరారు, ఈ ప్రచారంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మిడ్జిల్ మండలంలో పోలింగ్ కేంద్రాల వారీగా గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలన

**- రెండో విడత ఎన్నికల నిర్వహణపై అదనపు రెవెన్యూ కలెక్టర్ సమీక్ష**



**మహబూబ్ నగర్ డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

మిడ్జిల్ మండలంలో జరుగుతున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియను ఎం సీసీ నోడల్ ఆఫీసర్, అదనపు రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్ పోలింగ్ స్టేషన్ల వారీగా పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్తో పాటు బోయిన్పల్లి, మల్లాపూర్, మల్లాపురం పల్లి, వాడియాల్, వెలుగోముల, బైరాన్ పల్లి, రాణి పేట్, పసుపుల గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలన్న అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మిడ్జిల్ మండల తహసిల్దార్ పులి రాజు పాల్గొన్నారు

## పేదల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వ కట్టుబాటు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

పేదల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగరానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పేద కుటుంబాలకు వైద్యం ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, విద్య, ఉపాధి రంగాల్లో మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చి మహబూబ్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జాజిమొగ్గ నర్సింహులు, షేక్ ఉమర్, నాయకులు దేవేందర్ నాయక్, శేఖర్, అశ్వాక్ తదితరులు పాల్గొన్నారు.



# మన గ్రామం అభివృద్ధి చెందాలంటే నాకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి

**-బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రాంపోగు చంద్రకళ శేఖర్**

**-లింగనవాయిలో ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 14:** జోగులాంబ గద్వాల జిల్లా,అలంపూర్ నియోజకవర్గంలో 17వ తారీఖున మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగినై ఉండగా అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లావెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సహకారంతో గ్రామ పెద్దల ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రాంపోగు చంద్రకళ శేఖర్ సర్పంచ్ అభ్యర్థి బరిలో నిలిచారు.గ్రామస్తులు గ్రామంలోని ప్రతి గడపగడపకు తిరుగుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా రాంపొగు చంద్రకళ శేఖర్ ను సర్పంచ్ గా గెలిపించుకుంటామని గ్రామ పెద్దలు,యువత తదితరులు ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని సర్పంచ్ అభ్యర్థి రాంపోగు చంద్రకళ శేఖర్ తెలిపారు గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన ఫుట్ బాల్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.మంచి పరిపాలన ప్రజలకు అందజేస్తానని ఆమె తెలిపింది.రోడ్లు మరమ్మత్తులు,డ్రైనేజీ పునరుద్ధరణ,సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆమె ప్రచారంలో ఓటర్లకు తెలిపారు.లింగనవాయి గ్రామంలో ప్రజలంతా వీరి



ప్రచారంలో భాగంగా బ్రహ్మరథం పడుతున్నారు.ఇంటింటా ప్రచారంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ స్థానిక సంస్థల భారీలో నిలిచారు.సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉండి నిరంతరం గ్రామానికి సేవ చేస్తానని వారు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి అవకాశం కల్పించాలని కోరారు.

# ఎమ్మెల్యేని సన్మానించిన నూతన సర్పంచ్ వార్డు మెంబర్లు





**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 14:** 11వ తేదీన మొదటి విడత ఎన్నికలు జరిగాయి మొదటి విడతలో కొండపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభ్యర్థి సర్పంచ్ గా గెలుపొందిన కృష్ణారెడ్డి గెలుపొందిన సందర్భంగా సర్పంచ్ వార్డ్ మెంబర్లు కలిసి గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..నూతన సర్పంచిగా గెలుపొందిన విజేతకు హార్దిక శుభాకాంక్షలుగ్రామ సర్పంచ్ గ్రామానికి ప్రథమ పౌరుడు మీపై ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించడం జరిగింది.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సర్పంచ్ మాట్లాడుతూ..నా పై నమ్మకం ఉంచి నన్ను ఆశీర్వదించడం ప్రజలకు నాకు అభివృద్ధి కోసం సర్పంచ్ అవకాశం ఇచ్చిన నా గెలుపు కోసం కృషి చేసి ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు గోపి రెడ్డి, గోపాల్,కృష్ణ రెడ్డి, నర్సింహులు రాఘవ బంగారు,రామేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి ఎతరులకు అవకాశం కల్పించాలి

**- అధికార మార్పు కోసమే రాజకీయాల్లోకి**

**- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సహాయంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తాం**

**- ఎస్సీ ఎస్టీ వసతి గృహాల కల్పనకు కృషి**

**- 55 ఎకరాల భూమిలో ప్రభుత్వ సమీకృత భవనాలకు ఏర్పాటుకు కృషి**

**- గ్రామ అభివృద్ధి సంకల్పమే ఏకైక లక్ష్యం**

**- ఐనుల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి వోల్వాయి తిరుపతయ్య**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఎన్నో దశాబ్దాలనుంచి లంబాడీలకే గ్రామ సర్పంచ్గా అవకాశాలు కల్పిస్తున్నారని తద్వారా లంబాడ ఎ తరులకు ఒక్క మారు అవకాశం కల్పించాలని గ్రామ సర్పంచ్ అభ్యర్థి వోల్వాయి తిరుపతయ్య వ్యాఖ్యనించారు.. ఆదివారం సర్పంచ్ ఎన్నికల ప్రచార నేపథ్యంలో గ్రామంలోని అన్ని వార్డుల్లో ప్రజలు యువకులతో కలియ తిరుగుతూ, తమను సర్పంచిగా ఒకసారి అవకాశం కల్పించాలని సర్పంచ్ అభ్యర్థి వోల్వోయి తిరుపతయ్య ముమ్మురంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామంలోనే ఉండే విధంగా ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల కల్పనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా అధికార మార్పు నేపథ్యంలో రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరిగిందని సర్పంచ్ అభ్యర్థి స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామంలో ప్రభుత్వ భూమి 55 ఎకరాలు ఉన్నదని తద్వారా పరిపాలన సౌలభ్యం కొరకు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత శాఖల సమీకృత భవనాలు ఏర్పాటు చేస్తే గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన వివరించారు. దీంతోపాటు ప్రజలు



తమని గెలిపిస్తే గ్రామానికి నిధులు సేకరించే క్రమంలో తైబజారు కల్పనకు కృషి చేస్తామన్నారు. అచ్చంపేట టు బొక్కలింగపల్లి వరకు 72 కిలోమీటర్ల వరకు మండల ప్రజలు ప్రయాణం కొనసాగించాల్సి ఉంటుందని తద్వారా పాలన సౌలభ్యం నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలో మరో మండలం ఏర్పాటు చేస్తే దిశగా ప్రభుత్వానికి అర్జీ చేస్తామన్నారు. ప్రభుత్వపరంగా అందే సంక్షేమ ఫలాలను ఆదివాసులకు, ఎరుకుల జాతులకు రాకుండా దుష్టశక్తులు గతంలో అడ్డుకుంటూ తమ జాతిని అనగదొక్కే ప్రయత్నం చేశారు తప్ప మా జాతికి ఎలాంటి సహకారాలు అందజేయలేదని సర్పంచ్ అభ్యర్థి ఉల్వాయి తిరుపతయ్య ఆరోపించారు. కాగా పంచాయతీరాజ్ మంత్రి సీతక్క సహాయ సహకారాలతో ఆయుర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం. ప్రచార కార్యపకంలో మహిళలు ఫైనల్ గ్రామ యువకులు పాల్గొన్నారు

# ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి

**-ఇటిక్యాల సర్పంచ్ అభ్యర్థి ఆకేపోగు రాంబాబు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్14:** ఇటిక్యాల మండల కేంద్రం అభివృద్ధి చెందాలంటే 17వ తారీఖున మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలో గ్రామ ప్రజలంతా కలిసి నాకు ఓట్లు వేసి గెలిపించే దిశగా ఒక్కసారి సర్పంచ్ గా ఛాన్స్ ఇవ్వాలని ఇటిక్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆకేపోగు రాంబాబు అన్నారు.గ్రామానికి ఇచ్చిన 20 హామీలను నెరవేర్చుతానాన్ని ఆదివారం గ్రామంలో స్థానికులతో కలిసి ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు.నమూనా బ్యాలెట్ తో పాటు గ్రామానికి ఇచ్చిన హామీల కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ..గత పాలకుల హాయంలో అభివృద్ధి చెందలేదు గ్రామ పంచాయతీకి వచ్చే నిధులను సత్యం ప్రజలకు తెలవనీయకుండా ఉంచారని అన్నారు. తనకు ఒక్కసారి ఛాన్స్ ఇస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడుతానని ఈ అన్నారు.గ్రామ అభివృద్ధికి కావలసిన హామీలు క్రింది విధంగా ఉన్నాయి.

1)ఆడపిల్ల పుట్టిన వెంటనే రూ.3016/- చెల్లింపు

2)22 ఏండ్లు పైబడిన అమ్మాయిల వివాహంకు రూ15, 016/- ఇవ్వడం.

3)లింగమ్మ చెరువు కింద పట్టాలేని భూములకు పట్టాలకు కృషి

4).గ్రామ చావిడి నిర్మాణంకు కృషి.

5).ఎస్సీ కాలనీలో రేషన్ దుకాణం ఏర్పాటు కు కృషి.

6).నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం.

7).ప్రధాన రహదారి వెంట అండర్ డ్రైనేజి వ్యవస్థ నిర్మాణం.

8).బీసీ కాలనీలో కమ్యూనిటీ భవన నిర్మాణంకు కృషి.

9).ఆయా కాలనీలలో మూడు అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణాల ఏర్పాటు.

10)గ్రామ చివరన ఉన్న కాలువపై కల్వర్ట్ ఏర్పాటు.

11)గ్రామం మధ్యలో ఉన్న వాగు ( కడగొమ్ము ) పై వంతెన నిర్మాణం.

12)ఎస్సీ స్మశానవాటికకు వెళ్ళేదానికి ప్రత్యేక రోడ్డు నిర్మాణం.

13)కొత్త ఫెన్షన్ లకు కృషి.

14)గ్రామంలో మద్యపానం నిషేధంకు కృషి.

15)అకారణంగా మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు పంచాయతీ నిధుల ద్వారా రూ.6 వేలు చెల్లింపు.

16)ఆరు నెలలకు ఒక్కసారి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు

17)నూతన గ్రంథాలయ భవన నిర్మాణంకు కృషి

18)వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు

19)రైతులకు సబ్సిడీపై అవగాహన మరియు అమలుకు కృషి

20)బీసీ కాలనీలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటు చేస్తాను అని తెలిపారు.

